అన్నోజిగూడలో దుస్తులను పంపిణీ చేస్తున్న ఎంపీపీ జ్యోతి పాండు, జడ్పీటీసీ జంగారెడ్డి

విద్యార్థులకు యూనిఫామ్, టెస్ట్, నోట్ బుక్స్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల, కార్పొరేటర్ కొత్తకాపు అరుణ

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్, పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మోగిన బడిగంట

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2024-2025 నూతన విద్యాసంవత్సరానికి బుధవారం బడి గంట మోగింది. పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. మొదటి రోజు విద్యార్థులకు అల్పాహారం అందించలేదు. గత ప్రభుత్వం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేసిన సంగతి తెలిసిందే. విద్యార్థులకు నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందజేశారు.

- 'సర్కారు'లో కానరాని అల్పాహారం
- అటకెక్కిన మన ఊరు-మనబడి
- అసంపూర్తిగా అమ్మ ఆదర్శ పాఠశాల పనులు
- పూర్తికాని పనులు.. అసంపూర్తి భవనాలు
- విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు

ఎల్బీనగర్, జూన్ 12: పాఠశాలలు ప్రారంభం అయ్యాయి. తొలిరోజు విద్యార్థుల హాజరుశాతం అంతంత మాత్రంగానే ఉంది. పాఠశాలలకు కేవలం 20 నుంచి 30 శాతం మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారు. పాఠశాలల్లో తొలిరోజు విద్యార్థులు ఉత్సాహంగా హాజరైన అందరూ హాజరుకాకపోవడంతో పాఠశాల తరగతి గదులన్నీ కొంతమంది విద్యార్థులతో దర్శనం ఇచ్చాయి. పాఠశాలల్లో చాలా వరకు గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన మన ఊరు-మన బడి కార్యక్రమంలో సౌకర్యాలు సమకూరాయి. తాజాగా పాఠశాలల్లో కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టినా చాలా వరకు పాఠశాలల్లో ఇంకా డ్రెస్సులు పూర్తి స్థాయిలో అందలేదు. కొన్ని పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలను పంపిణీ చేయగా, కొన్ని పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల పంపిణీతోనే సరిపెట్టారు. కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో తొలిరోజు పాఠశాలకు 30 శాతం లోపే విద్యార్థులు హాజరయ్యారు.

☛ బడిబాట కార్యక్రమంలో భాగంగా కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, నాయకులు కృష్ణమూర్తి, రాజేశ్, తిరుమల్, వెంకట్ రెడ్డి, తోట మహేందర్ యాదవ్ పాల్గొన్నారు.

☛ కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పద్మారావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఎల్బీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, సరూర్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోనూ తొలిరోజు ఉత్తీర్ణత శాతం తగ్గడంతో పాటు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఎక్కడ కూడా విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ సదుపాయం కల్పించలేదు.

కంపుకొడుతున్న టాయిలెట్స్

పాఠశాలలు ప్రారంభోత్సవానికి ముందే పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉండగా అందుకు భిన్నంగా ఎల్బీనగర్ ప్రాథమిక పాఠశాలలో తొలిరోజే అధ్వాన పరిస్థితులు దర్శనం ఇచ్చాయి. కంపుకొడుతున్న టాయిలెట్స్.. వాటిని క్లీనింగ్‌తో పాటు వాడుకునేందుకు నీరు లేకపోవడంతో టాయిలెట్స్ మరింత అధ్వానంగా మారాయి. ప్రాథమిక పాఠశాలలో సుమారు 300 మంది విద్యార్థులు ఉండగా టాయిలెట్స్ బ్లాక్‌లో నీరు అందుబాటులో లేకపోవడంతో కంపు కొడుతాయని వాపోతున్నారు. అదే విధంగా ఎల్బీనగర్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణాలు ఇంకా కొనసాగుతున్నాయి.

అంతంత మాత్రంగానే విద్యార్థుల హాజరు

మన్సూరాబాద్, జూన్ 12: రెండు నెలల వేసవి సెలవుల అనంతరం బుధవారం రోజున ప్రారంభమైన పాఠశాలలకు కొందరు విద్యార్థులు ఉత్సాహంగా తరలిరాగా మరికొందరు ఇంకా సెలవుల మత్తు నుంచి బయటకు రానట్టు కనపడింది. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం రోజున విద్యార్థుల హాజరు మందకొడిగానే ఉన్నది. చిన్నారులను తల్లిదండ్రులు వెంటబెట్టుకుని పాఠశాలలో వదిలిపోయే సన్నివేశాలతో పాటు పాఠశాలకు వెళ్లం అంటూ మంకు చేసే విద్యార్థులను బలవంతంగా బడిలోకి చేర్చే సన్నివేశాలు కనపడ్డాయి. పాఠశాలకు వచ్చిన విద్యార్థుల్లో మాత్రం నూతనోత్సాహం కనపడింది. విద్యార్థుల్లో తమ తరగతి ఒక మెట్టు పెరిగిందని... మరికొందరిలో తాము పదో తరగతిలోకి ప్రవేశించామన్న ఆనందం కనపడింది. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని మన్సూరాబాద్, విజయశ్రీకాలనీ, ఇందిరానగర్ కాలనీలలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, నాగోల్ డివిజన్ పరిధిలోని ప్రెస్ కాలనీ, రాజీవ్‌గాంధీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నాగోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బండ్లగూడ, ఫతుల్లాగూడ సర్వే నం.58లలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మొదటి రోజు హాజరు శాతం సగానికి మించలేదని చెప్పుకోవచ్చును. ప్రెస్‌కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 278 మంది విద్యార్థులకు గాను 87 మంది, నాగోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 835 మందికి గాను 122 మంది, రాజీవ్‌గాంధీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 400 మందికి గాను 60 మంది హాజరయ్యారు.

విద్యార్థులకు అందించే బ్రేక్‌ఫాస్ట్‌పై స్పష్టత కరువు

గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ అందించే వారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తూ వారి ఆరోగ్యాల పరిరక్షణకు పాటుపడ్డారు. బుధవారం నుంచి ప్రారంభమైన నూతన విద్యా సంవత్సరం మొదటి రోజు ఏ పాఠశాల్లోనూ విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ అందించిన దాఖలాలు లేవు. ముందు ముందు ఇస్తుందా అనే విషయంలోనూ స్పష్టత లేదు. భవిష్యత్తులో విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ అందిస్తారో లేదో తెలియదంటున్నారు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హయాంలోని ప్రభుత్వం పేద విద్యార్థులకు అందించే బ్రేక్‌ఫాస్ట్‌కు మంగళం పాడుతుందేమోనన్న అనుమానాలు కలుగుతున్నాయి.

☛ బడంగ్‌పేట, జూన్ 12: మహేశ్వరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రంగారెడ్డి జిల్లా జడ్పీచైర్ పర్సన్ తీగల అనితా రెడ్డి విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. బడంగ్‌పేట, బాలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కార్పొరేటర్లు బండారు మనోహర్, ఎర్ర మహేశ్వరి జైయింద్, బాలు, నాయకులు లిక్కి కృష్ణారెడ్డి, రాళ్ల గూడెం శ్రీనివాస్ రెడ్డితో కలిసి విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ అందజేశారు. మహేశ్వరం, బాలాపూర్, సరూర్‌నగర్ మండలాల పరిధిలో విద్యాధికారి డి.కృష్ణయ్య బడిబాట కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు విద్యార్థులందరికీ నోట్‌బుక్స్, పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ అందే విధంగా హెడ్ మాస్టర్లను కోఆర్డినేటర్ చేస్తున్నారు.

☛ హయత్‌నగర్, జూన్ 12: హయత్‌నగర్‌లోని జెడ్పీ హెచ్‌ఎస్‌లో ప్రభుత్వం సరఫరా చేసిన నోట్ బుక్స్, పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్‌ను విద్యార్థులకు హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇంద్ర, ఏఏపీసీ చైర్మన్ అమరావతి, గ్రామ పెద్దలు నక్క దర్శన్, బోడ భిక్షపతి, భాస్కర్ సాగర్, నాయకులు గంగని శ్రీను, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

☛ సైదాబాద్, జూన్ 12 : కుర్మబస్తీలోని ఆర్యసమాజ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్, టెస్ట్ బుక్స్, నోట్‌బుక్స్‌ను విద్యార్థులకు కార్పొరేటర్ కొత్తకాపు అరుణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నర్సింహ, పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

☛ ఆర్కేపురం, జూన్ 12 : సరూర్‌నగర్ డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ సందర్శించి విద్యార్థులకు నూతన పుస్తకాలను, పాఠశాల దుస్తువులను అందజేశారు.

☛ కందుకూరు, జూన్ 12 : అన్నోజిగూడ ప్రభుత్వ పాఠశాలలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఎంపీపీ మంద జ్యోతి పాండు విద్యార్థులకు దుస్తులు, పాఠ్య, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కాకి ఇందిరమ్మ దశరథ ముదిరాజ్, ఎంపీడీఓ సరిత, ఎంఈఓ మనోహర్, మాజీ ఎంపీటీసీ గొర్రెంకల అనురాధ యాదయ్య, హెచ్‌ఎం శ్రీశైలం, కాంప్లెక్స్ హెచ్‌ఎం కుమారి, పాఠశాల కమిటీ చైర్మన్ శోభ, మాజీ చైర్మన్లు, ఢిల్లీ కృష్ణ, ఢిల్లీ యాదయ్య, జక్కుల మహేందర్, ఉపాధ్యాయులు చింతగాల్ల విజయ, వెంకటస్వామి, అంజని దేవి, సత్యవాణి, సరిత పాల్గొన్నారు.

☛ కొత్తూరు, బండమీది గూడూరు, మాలగూడతో పాటు, గూడూరు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి బడీడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లావణ్య, హెచ్‌ఎం కిషన్.. విద్యార్థుల తల్లి తండ్రులను కోరారు. అనంతరం పాఠశాలలో ఉచితంగా దుస్తులు, నోట్, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయూబ్, మృణాళిని, ఓంకారం, ఎండీ బషీర్, వెంకటేశం, శ్రీదేవి, అంజలి, విద్యార్థులు పాల్గొన్నారు.

☛ చాదర్‌ఘాట్, జూన్ 12: ఛావునీ డివిజన్‌లోని కాలాడేరా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కార్పొరేటర్ ఎం.ఏ.సలాం షాహీద్ విద్యార్థులకు యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ రాధాకృష్ణ, డిప్యూటీ ఐఓఎస్ వరప్రసాద్ రెడ్డి, ఎంఐఎం నేత మోసీన్ పీర్ పాల్గొన్నారు.

☛ చంపాపేట, జూన్ 12: చంపాపేట, కర్మన్‌ఘాట్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఉర్దూ, రెండు తెలుగు ప్రైమరీ స్కూల్స్‌లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు.

☛ మలక్‌పేట, జూన్ 12: సంజీవయ్యనగర్, గడ్డిఅన్నారంలోని పాఠశాలల్లో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి మూసారాంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ మధుసూదన్‌రెడ్డి పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ రాధాకృష్ణమూర్తి, జీహెచ్‌ఎంసీ యూసీడీ సీఓ రామకృష్ణ, గడ్డి అన్నారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, సంజీవయ్యనగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శశికళ, ఉపాధ్యాయులు శకుంతల, సునందా, అనురాధ, పద్మ, స్నేహలత, రూపావాని, వెంకటగిరి, సదానంద్, ఆర్‌ఓ ఆండాల్, సంతోష పాల్గొన్నారు.

తొలిరోజు పాఠశాలకు హాజరైన విద్యార్థులు

పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు కృషి చేస్తా

మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల

సైదాబాద్, జూన్ 12 : ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించటానికి కృషి చేస్తానని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల తెలిపారు. బుధవారం సైదాబాద్, అక్బర్‌బాగ్ డివిజన్ల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మలక్‌పేట బి-బ్లాక్‌లోని ప్రభుత్వ అంధ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సైదాబాద్, అక్బర్‌బాగ్ డివిజన్ల కార్పొరేటర్లు కొత్తకాపు అరుణ, మినాజుద్దీన్‌లతో కలిసి పాఠ్య పుస్తకాలను, ఏకరూప దుస్తువులు, నోట్ బుక్స్‌ను అందజేత కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాఠశాలలు ప్రారంభమైన రోజే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తువులు, నోట్ బుక్స్ ఇవ్వటం మొదటిసారిగా తాను చూస్తున్నానని తెలిపారు. గతంలో పాఠశాలలు ప్రారంభమైన అనేక రోజుల తర్వాత వచ్చేవని, కానీ ప్రస్తుతం మొదటి రోజు ఇవ్వటం చాలా సంతోషంగా ఉందన్నారు. సైదాబాద్, అక్బర్‌బాగ్ డివిజన్ల కార్పొరేటర్లు కొత్తకాపు అరుణ, మినాజుద్దీన్, సైదాబాద్ జోన్ డిప్యూటీ విద్యాశాఖ అధికారి తిరునగరి రాధాకృష్ణ, జీహెచ్‌ఎంసీ మలక్‌పేట సర్కిల్ యూడీసీ పీవో యుగంధర్ రెడ్డి, వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆదర్శంగా ఉండాలి

ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, జూన్ 12: ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థులు ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం వనస్థలిపురంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంలు, పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు, ప్రతిభ ఉన్న ఉపాధ్యాయులు బోధిస్తారన్నారు. అన్ని సందర్భాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వెంకటేశ్వరరెడ్డి, మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్, లగ్గోని శ్రీధర్ గౌడ్, హెడ్ మాస్టర్ దుర్గాలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాహెబ్‌నగర్ సర్కిల్‌లో...

సాహెబ్‌నగర్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రభుత్వ అందజేసిన యూనిఫాం, పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి చేతులమీదుగా పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సకల సౌకర్యాలతో ఉచితంగా విద్యా బోధన చేస్తున్న ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మహేశ్వరంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా రెడ్డి, చిత్రంలో ఎంఈవో కృష్ణయ్య తదితరులు

బాలాపూర్‌లో విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కార్పొరేటర్లు

ఎల్బీనగర్ ప్రాథమిక పాఠశాలలో టాయిలెట్ల దుస్థితి

ఎల్బీనగర్ ఉన్నత పాఠశాలలో పూర్తి కాని అదనపు తరగతి గదుల నిర్మాణం

నూతన విద్యా సంవత్సరం ప్రారంభం రోజున ప్రార్థన గేయాన్ని ఆలపిస్తున్న నాగోల్, చంపాపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి అధ్వానం : డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్

బడంగ్‌పేట, జూన్ 2: ప్రభుత్వ పాఠశాల స్థితి గతులపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదని బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ ఆరోపించారు. రెండు మూడు రోజుల నుంచి ప్రభుత్వ పాఠశాలలను సందర్శించడం జరిగిందని.. ఏ పాఠశాలలో కూడా సరైన వసతులు లేవన్నారు. ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్ ఉంటే క్లీన్ చేయడానికి ఎవరూ లేరన్నారు. పాఠశాల గదులను శుభ్రం చేయడానికి స్వీపర్స్, అంటెండర్లు, నైట్ వాచ్‌మన్లు లేరన్నారు. దీంతో విద్యార్థులు తరగతి గదులను శుభ్రం చేసుకోవాల్సి వస్తుందని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ల నుంచి పాఠశాలల మెయింటెనెన్స్ చేయడానికి నిధులు కేటాయించాలని విన్నవించినా ఎవరూ వినడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు సరిగా లేకపోవడంతో పేద, మధ్య తరగతి ప్రజలు అప్పులు చేసి ప్రైవేట్ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

చిన్నారులతో పనులు చేయిస్తే చర్యలు తప్పవు

సైదాబాద్, జూన్ 12 : బడీడు పిల్లలందరూ పాఠశాలల్లోనే ఉండాలని, బాల కార్మికులుగా ఎక్కడ పనిచేయకూడదని మెట్రో పాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ పారా లీగల్ వలంటీర్ పి.సత్యనారాయణ రాజు తెలిపారు. బుధవారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని శంకేశ్వరబజార్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేఖ దినోత్సవం అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 14 ఏండ్ల లోపు పిల్లలతో పనులను చేయించటం నేరమన్నారు. చిన్నారులు స్కూల్‌కు వెళ్లి చదువుకొనే విధంగా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక, రాధికారాణి తదితరులు పాల్గొన్నారు.

చైతన్యపురిలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ విద్యార్థులకు రూ.12లక్షల మెరిట్ స్కాలర్‌షిప్‌ను అందజేస్తున్న సినీనటి, బిగ్‌బాస్ ఫేం రితిక, సంస్థ చైర్‌పర్సన్ గీత, డైరెక్టర్ రాము యాదవ్ తదితరులు

ఫ్యాషన్ డిజైనింగ్‌లో మహిళలకు ఉజ్వల భవిష్యత్

ఎల్బీనగర్, జూన్ 12: పోటీ ప్రపంచంలో ఫ్యాషన్ డిజైనింగ్‌లో మహిళలకు ఉజ్వల భవిష్యత్ ఉందని సినీనటి, బిగ్‌బాస్ ఫేం రితిక రోస్ అన్నారు. చైతన్యపురిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ వారి ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్ టెస్ట్‌లో ఉత్తీర్ణత సాధించిన వారికి రూ.12లక్షల స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ డైరెక్టర్ కన్నెబోయిన రాము యాదవ్, సంస్థ చైర్‌పర్సన్ కన్నెబోయిన గీత, ఇన్‌చార్జి భవాని, అధ్యాపకులు నందిని, మౌనిక, స్నేహ, సరిత పాల్గొన్నారు.

ప్రత్యంగిరా అమ్మవారికి వజ్రంతో కూడిన ముక్కెర

ఆర్కేపురం, జూన్ 12 : ఆర్కేపురం డివిజనలోని కుర్తాళం పీఠం ప్రత్యంగిరా పరమేశ్వరి అమ్మవారికి బుధవారం ఉదయ లక్ష్మి అనే భక్తురాలు వజ్రంతో కూడిన ముక్కెరను సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రత్యంగిరా పరమేశ్వరి అమ్మవారు ఎంతో మహిమగల అమ్మవారని, అమ్మవారిని నమ్ముకుంటే ఎటుంటి సమస్య వున్నా తొలగిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్, సువర్ణలత, విటల్‌శర్మ, సాయికుమార్‌శర్మ, అరుణ, హేమ, రామశర్మ తదితరులు ఉన్నారు.

రమణారావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

ఎమ్మెల్యే పరామర్శ

ఆర్కేపురం, జూన్ 12 : మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ బావ రమణారావు నాలుగు రోజుల క్రితం ఆకస్మికంగా మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి బుధవారం అల్కాపురిలోని రమణారావు నివాసంలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించి.. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మురుకుంట్ల విజయభారతి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నాగేశ్, నాయకులు సాజీద్, గొడుగు శ్రీనివాస్, న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర శ్రీనివాస్, వీరమళ్ల రామ్‌నరసింహ గౌడ్, కంచర్ల శేఖర్, జగన్మోహన్‌రెడ్డి, పెంబర్తి శ్రీనివాస్, లిక్క ఊర్మిళారెడ్డి తదితరులు ఉన్నారు.